TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**15.02.2014**

**హైద్రాబాద్**

# టిఆర్‌సి చర్చ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **15.02.2014,** శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **"పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా-సీమాంధ్రలో కలువుతున్న ముంపు రపాంతాలు-కార్యాచరణ"** అనే అంశంపై 109వ చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ చర్చా కార్యక్రమంలో డా॥ సూరేపల్లి సుజాత, కన్వీనర్, తెలంగాణ భూమి రక్షణ సంఘం మరియు తెలంగాణ రచయితల వేదిక(తెరవే), శ్రీ డి.భీమయ్య, రిటైర్డ్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, శ్రీ సోంది వీరయ్య, స్టేట్ ప్రెసిడెంట్, గిరిజన సంక్షేమ పరిషత్, శ్రీ రమనాల లక్ష్మయ్య, స్టేట్ జనరల్ సెక్రటరీ, తుడుం దెబ్బ, మరియు స్టేట్ సెక్రటరీ, తెలంగాణ ప్రజా ఫ్రంట్, శ్రీ జి. బుచ్చయ్య, స్పెషల్ కరస్పాండెంట్, వి6 న్యూస్ ఛానల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో తెలంగాన రాష్ట్ర ఏర్పాటు జరుగుతుందని సంతోషించాలో, ఈరోజు అసెంబ్లీ పార్లమెంట్‌లలో చర్చ పేరుమీద జరిగే రచ్చను చూస్తే ఒక రకమైన విరక్తి వస్తున్న సందర్భం ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటుకు పూర్వం ఏదైతే రాష్ట్రం ఉన్నదో ఆ రాష్ట్ర ఏర్పాటుకు అనేక కమీషన్లు, కమిటీలు, చర్చలు జరిపి ఏర్పాటవుతున్న తెలంగాణకు అనేక ఆకాంక్షలు అందులో ఈరోజు ఆదివాసుల జీవితాలను కాలరాస్తున్న పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడం. అంతేకాక ముంపు ప్రాంతాలను ఆంధ్రలో కలపడం లాంటి పరిస్థితిలో ముంపు ప్రాంతాలు ఆంధ్రలో ఉన్న తెలంగాణలో ఉన్న ఆదివాసులు నిర్వాసితులు అవుతున్నారు. చట్టప్రకారం ఆదివాసుల భూములను ఆదివాసేతరులు భూములను తీసుకోరాదు. కానీ ఆంధ్రులు అనేక ఆశలు చూపి, గిరిజనేతరులు ఆదివాసీ స్త్రీలను వివాహం చేసుకోవడం తద్వారా ఆదివాసులుగా గుర్తుంచబడి భూములను ఆక్రమించుకున్నారు. ఈవిధంగా ఆదివాసులను మోసానికి గురి చేస్తున్నారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యుల్డ్ (సి క్లాజు (6) ప్రకారం ఒక షెడ్యూల్డ్ గ్రామాలను తొలగించే అధికారం రాష్ట్రపతికి మాత్రమే ఉంది. కానీ ఈ ప్రాజెక్టు వల్ల 274 షెడ్యూల్డ్ హోదా కలిగిన గ్రాలున్నాయి. పంచాయతీరాజ్ చట్టం 1998 సెక్షన్ 4(1) ప్రకారం షెడ్యుల్డ్ ప్రాంతాలలో అభివృద్ధి ప్రాజెక్టుల కొసం భుమిని సేకరించే ముమదు గ్రామ సభలను సంప్రదించి, ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి. కానీ మన పాలకులు ఈ చట్టలను ఉల్లంఘించి పోలవరం ప్రాజెక్టును కట్టాలనిచూస్తున్నారు. ఇది ఒక అమానవీయమైన చర్యగా వక్తలు పేర్కొన్నారు. దీనిలో అన్ని రాజకీయ పార్టీలు తమ పాత్ర పోషిస్తు, కేవలం రాజకీయ ప్రయోజనాలను చూస్తూ తెలంగాన వస్తేచాలు అనడం ఓ దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాం అని వక్తలు పేర్కొన్నారు. ఈరోజు తెలంగాణ కోరుతున్న సమాజం, తెలంగాణ కోసం పోరాడుతున్న సంస్థలు ఆదివాసులకు మద్దతిస్తూ మాట్లాడాల్సిన అవసరం ఉమది. మూడు లక్షల మంది ఆదివాస్తులను, లక్షా యాభైవేల ఎకరాల భుమిని, 400 గ్రామాలను వేలాది ఎకరాల రిజర్వు ఫారెస్టను, పరిసరాలలో తరాలుగా పెనవేసుకున్న అనుబంధాన్ని తెంచివేస్తూ ఆదివాసీ రక్షణలను బేఖాతరు చేస్తూ జాతీయ హోదా కల్పించడం అతి దుర్మార్గంగా ఆదివాసులతో సంబంధం లేకుండా సీమాంధ్రలో కలపడం ముమ్మాటికీ అప్రజాస్వామిక చర్య. వెంటనే పోలవరం ప్రాజెక్టు జాతీయ హోదాను రద్దు చేయాలి, పోలవరం ప్రాజెక్టును వ్యతిరేకించాలి. ఆదివాసుల హక్కులను రక్షించాలని, ఆదివాసుల జీవితాలను బలిచేసే తెలంగాణ తీసుకోవడం సరికాదని చర్చలో చర్చించారు.

ఈ కార్యక్రమంలో డా॥ సత్యలక్ష్మి, యురేనియం వ్యతిరేక పోరాట కమిటీ, పర్సా కిషన్‌రావు, ఉద్యమ కార్యకర్త, హరికాంత్, తెలంగాణ నెటిజన్స్ ఫోరం, భిక్షం గుజ్జా, ప్రొ అన్వర్ ఖాన్, సనాఉల్లా.....మొ॥ వారు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**

**కో-ఆర్డినేటర్, టిఆర్‌సి**